నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 15 మార్చి 2025 పేజీలు 8



# వైభవం..రథోత్సవం..

- హాజరైన అశేష జనవాహిని
- శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో వేలాదిమందికి మజ్జిగ, పానకం, వడపప్పు పంపిణీ

కర్నూలు/పత్తికొండ: మేజర్‌న్యూస్‌బ్యూరో

పత్తికొండ వద్ద ఏర్పాటు చేయబోతున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను ఆరు నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ సంబంధిత కంపెనీ అధికారులను ఆదేశించారు. ఆరు నెలల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమ ప్రారంభోత్సవానికి వస్తారని ఆయన చెప్పారు. శుక్రవారం పత్తికొండ నియోజకవర్గం దూదెకొండ రెవెన్యూ గ్రామం కోతిరాళ్ల గ్రామం వద్ద 11 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను మంత్రి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో



ప్రాజెక్టు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, ఎంపి, టీడీపీ జిల్లా అధ్యక్షులు

# ఆరు నెలల్లో పనులు పూర్తి చేయండి

- ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తారు
- రాష్ట్ర పరిశ్రమలు ,వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి.భరత్



# ట'మాట' నిలబెట్టుకున్నారు..

- పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన
- ఆరు నెలల్లో అందుబాటులోకి తెస్తామన్న మంత్రి టిజి.భరత్



మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్

కర్నూలు/పత్తికొండ, మేజర్‌న్యూస్‌బ్యూరో : రాష్ట్రంలో తొమ్మిదినెలల క్రితం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో తానిచ్చినట'మాట' నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. కర్నూలు జిల్లా పశ్చిమ భాగంలో టమోటా సాగు అధికంగా ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో 1.20లక్షల ఎకరాల్లో టమోటా సాగు చేస్తోంటే, పత్తి కొండప్రాంతంలో7,900 హెక్టర్లలో టమోటా సాగు చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా టమోటా ఉత్పత్తిలో 30 నుండి 40శాతం ఈ ప్రాంతం నుండే వస్తోంది. పత్తికొండ, తుగ్గలి, దేవనకొండ, క్రిష్ణగిరి, ఆదోని, గోనెగండ్ల, ఆస్పరి, ఆలూరు ప్రాంతాల్లో రైతులు టమోటా ఎక్కువగా పండిస్తారు. టమోటాకు గిట్టుబాటు ధర దొరక్క ప్రతి ఏటా రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. గిట్టుబాటు ధర దొరకని పరిస్థితి తలెత్తినప్పుడు రోడ్డుపై పారబోయడం, నష్టాన్ని దిగమింగుకుని మళ్లీ ఆశతో పంట సాగుకు దిగడం ఇక్కడి రైతుకు పరిపాటిగా మారింది. దీంతో రైతుకుదేలవుతున్నాడు. ఈ పరిస్థితి నుండి రైతును గట్టెక్కించడానికి ఇక్కడ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పెట్టాలన్న డిమాండ్ దశాబ్దాలుగాఉంది. ఎన్నికల సమయంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయిస్తామంటూ రాజకీయ పార్టీలు హామీ ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక దాన్ని మరవడం ఆనవాయితీగా వస్తోంది. ఇన్నేళ్ల తర్వాత రైతుల కల తీర బోతోంది. పత్తికొండ మండలం దూదెకొండ రెవెన్యూ గ్రామ పరిధిలోని కోతిరాళ్ల గ్రామంలో11 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయను న్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్ భూమి పూజ నిర్వహించి యూనిట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత సంస్థ అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో



# సెగ రేపుతున్న ఎండలు

- పగటిపూట భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు
- పెరిగిన ఉక్కపోత
- మధ్యాహ్నం కర్నూలును తలపిస్తున్న రోడ్లు

6లో





# మగవారు చీర కట్టారు..!

- కోరికలు వేరైనా కొంగు మాత్రం తప్పదు..
- అనాధిగా సాంప్రదాయానికే సై
- సంతేకుడూరులో అట్టహాసంగా ఆరంభమైన హెూళీ



2లో

దేవాలయానికి బయల్దేరుతున్న మగమహారాణులు

# ఉత్సాహంగా హెూళీ

- రంగులు చల్లుకున్న యువత
- కర్నూలు నగరంలో పలు చోట్ల కేరింతలు



2లో



హత్యకు గురైన సంజన్న

# శరీన్‌నగర్‌లో వ్యక్తి దారుణ హత్య

- ఆధిపత్య పోరా..అక్రమ సంబంధమా..?
- హత్య చేసిన ప్రముఖ రౌడీషీటర్
- కేసు ఛేదనలో నిమగ్నులైన పోలీసులు

7లో


సూర్య



# ఆరు నెలల్లో పనులు పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి రైతులకు అండగా నిలుస్తామని ఇచ్చిన హామీ మేరకు టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ చూపించారని చెప్పారు. ఈ పరిశ్రమలో టమోటా కెచప్, టొమాటో పేస్ట్, టమోటా పచ్చళ్ళు తయారు చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి చెప్పారు. పరిశ్రమకు అవసరమైన విధంగా నాణ్యమైన టమోటా పండించాలని ఆయన రైతుకు సూచించారు. రైతుల్లో అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖను ఆయన ఆదేశించారు. ఇకపై టమోటా పండించే రైతుకు మార్కెట్, గిట్టుబాటు ధర కష్టాలుండవని ఆయన చెప్పారు. పరిశ్రమ ఏర్పాటుకు 11 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. కెచప్ తయారీకి అవసరమైన టమోటాలు పండించేలా రైతుల్లో అవగాహన తీసుకురావాలని, అప్పుడే రైతుకు మంచి జరుగుతుందని, పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న వారికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో పత్తికొండ మండలంలో టమోటా పంట సాగు చాలా ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. టమోటా పల్ప్ చేస్తే రోజూ 10 నుండి 15 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేయవచ్చని, అదే డీహైడ్రేషన్ చేస్తే రోజుకు 5 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేయవచ్చని ఆయన చెప్పారు. టమోటా లేని పక్షంలో మామిడి, అరటి, బొప్పాయి, జామపండ్లను కూడా ప్రాసెస్ చేసుకోవచ్చని కలెక్టర్ వివరించారు. 2014-19 మధ్య కాలంలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్న కారణంగా అక్కడ స్టీల్ ప్లాంట్ ఊపిరి పోసుకుందని ఆయన చెప్పారు. స్టీల్ ప్లాంట్ ఈ నెల 19వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపి

ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు టమో టా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకున్నారని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు తొమ్మిది నెలల్లోనే చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓర్వకల్లు మండ లంలో ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయించాలని మంత్రి టి.జి.భరత్‌ను ఆయన కోరారు. కర్నూలు నుండి బళ్లారి వెళ్లేందుకు జాతీయరహదారి నిర్మాణం చేయించాలని కేంద్రమంత్రి గడ్కరేను కోరినట్లు ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే ఈ రోడ్డు నిర్మాణం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. పశ్చిమ ప్రాంతంలోని గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ తదితర ప్రాజెక్టులపై శాసనసభలో చర్చ జరిగిందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పని చేస్తోందని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రాష్ట్రంలో 1.20 లక్షల ఎకరాల్లో ట వె ా టా సాగు చేస్తోం టే అందులో 30 నుండి 40శాతం పత్తి కొండలో సాగు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చెప్పారు. మంచి ధర ఉన్నప్పుడు మార్కెట్‌లో అమ్ముకున్నా మిగిలిన సమయాల్లో ప్రాసెసింగ్ యూని ట్‌కు అమ్ముకోవచ్చని, దీని ద్వారా నష్టమనే కష్టం నుండి రైతు బయట పడతాడని ఆయన చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తన నియోజకవర్గ టమోటా రైతులకు ఇచ్చిన హామీ మేరకు టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఆరునెలల్లో యూనిట్ నిర్మాణంపూర్తి చేయాలంటూ ప్రభుత్వం నిర్దిష్ట సమయం నిర్ణయించడంతో ఇక్కడి రైతులకు ఇక మంచి రోజులు వచ్చినట్లేనని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తమ హయాంలో పత్తికొండ టమోటా రైతుల కష్టాలు గట్టెక్క నుండడం చాలా సంతోషాన్నిస్తోందనిఆయనఅన్నారు.ఏ రకమైన టమోటా పండిస్తే లాభదాయకంగా ఉంటుందన్న దానిపై రైతులకు శిక్షణ కూడా ఇవ్వబోతున్నట్లు ఆయన చెప్పారు. పందికోన కుడి కాలువ ద్వారా దేవనకొండ మండలంలో మంచి పంటలు పండిస్తున్నారని, ఎడమ కాలువ నుండి కూడా నీరిచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఇఓ డాక్టర్ గెద్దం శేఖర్‌బాబు మాట్లాడుతూ ఆరు నెలల్లో పరిశ్రమ నిర్మాణాలు పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభిస్తుందని చెప్పారు. వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, ఆర్డీఓ భరత్, జిల్లా తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ట'మాట' నిలబెట్టుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

టమోటా ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి వ స్తే టమోటా రైతుకు ఊరట లభించడం ఖాయం. పండించిన పంటను ఖర్చులు భరించి దూర ప్రాంతాలకు రవాణా చేయాల్సిన దుస్థితి తప్పుతుంది. అలాగే ఆరుగాలం కష్టించి పండించిన టమోటాకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం ఇకపై ఉండకపోవచ్చు. పత్తికొండ, ఆలూరు, ఆదోని తదితర ప్రాంతాల్లో పండించే టమోటా కెచప్ తయారు చేసేందుకు ఉపయోగపడ దని, అందువల్లే ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఆయా కంపెనీలు ముందుకు రావడం లేదని ఇంత కాలం తెలిసిన బహిరంగ రహస్యం. ఇప్పుడు కూడా స్థానిక రైతులు కెచప్‌కు పనికి వచ్చే టమోటా పండిస్తేనే ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి టి.జి.భరత్ చెప్పారు. ఇందుకోసం వ్యవసాయశాఖ రైతులను చైతన్య పరిచాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకమైన జిన్‌తో టమోటా పండిస్తే మార్కెట్‌లో దొరికే కెచప్‌ల రుచికి తీసిపోని విధంగా ఉంటుందని, అదే విధంగా మార్కెట్ కూడా బాగా ఉంటుందన్న విషయాన్ని రైతులకు తెలియజెప్పి వారు ఆ వైపుగా పంట పండించేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయశాఖపై ఉంటుంది. ఇప్పటి నుండే రైతుల్లో అవగాహన పెంచితే పత్తికొండ వద్ద ఏర్పాటు చేయనున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి వచ్చే సరికి పంట కూడా చేతికి వచ్చే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ గుర్తించి పని చేయాల్సి ఉంది. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా కూడా వ్యవసాయశాఖకు మార్గదర్శనం చేశారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా 32 మందికి ఉపాధి లభించనుండగా, మరో 100 మందికి పరోక్షంగా ఉపాధి కల్పన జరగబోతోంది. ఇక రైతాంగానికి తాము పండించే పంటకు స్థానికంగానే మార్కెట్ దొరకడంతో పాటు గిట్టుబాటు ధర కూడా లభించే అవకాశం ఏర్పడబోతోంది.

## మగ వారు చీర కట్టారు..!

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా హోలీ పండుగ రంగులు చల్లుకొని సంబరాలు చేసుకుంటే ఆ గ్రామంలో మాత్రం ఖచ్చితంగా మగవారు మహారాణుల్లా కనిపించాల్సిందే. ఆదోని మండలం సంతేకుడ్లూరు గ్రామంలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయంలో రతీమన్మధుల రథోత్సవ పూజలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మీసాలు తిరిగిన ఎంతటి మగవాడైనసరే కోరికలు తీరాలన్న, కుటుంబం బాగుండాలని మొక్కుబడుల్లోభాగంగా చీర కట్టి రతీమన్మధులను దర్శించుకోవడం జరిగింది. ఇందులోభాగంగా దాదాపు ఉదయం నుంచి సాయంత్రం వరకు కోరికలు కోరిన.. నేరవేరిన మగవారు అంచు పట్టు చీర కట్టుకొని నెత్తిన పూలను పెట్టుకొని బంగారు ఆభరణాలను ధరించి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి స్వామివారి దేవాలయాన్ని ప్రత్యేక పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది. నేడు కూడ సంబరాలు జరగనున్నాయి.



పూజలందుకుంటున్న రతీమన్మధులు



వేషధారణలతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవం.. రథోత్సవం..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం ఊరేగింపుగా వచ్చి మామిడి తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన రథమండపములో స్వామివారిని, అమ్మవార్లను ఆసీనులను చేశారు. అహోబిలం 46వ పీఠాధిపతి మొదటగా రథంలో ఆసీనులైన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మొదటి పూజ అనంతరం వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణల మధ్య రథోత్సవం ఆలయ మాడా వీధుల గుండా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు కళ్యాణం జరిగిన రోజున దర్శించుకోలేని భక్తుల కోసం, లోక సంక్షేమం కోసం రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డిలతో పాటు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**రథోత్సవానికి హాజరైన టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి :** దిగువ అహోబిలంలో శుక్రవారం జరిగిన రథోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరుడు ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా



పూజలో పాల్గొని రథోత్సవ ప్రారంభంలో రథంను లాగారు. ఆయన వెంట టిడిపి నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, అహోబిలం టిడిపి నాయకులు గంగాధర్ తదితరులు ఉన్నారు.

**రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల :** దిగువ అహోబిలంలో జరిగిన రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. పదంలో జరిగిన శ్రీ ప్రహ్లాద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. రధాన్ని ముందుకు లాగి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి కుమారులు గంగుల ఫణి



కుమార్ రెడ్డి, గంగుల భరత్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, నాయకులు గంగుల రామిరెడ్డి, వైస్ ఎంపీపీ నాసరి ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, నరసాపురం ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వేలాదిమందికి మజ్జిగ, పానకం, వడపప్పు పంపిణీ :** దిగువ అహోబిలం లో శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో బ్రహ్మోత్సవాల్లో విచ్చేసిన వేలాది భక్తులకు మజ్జిగను, పానకం, వడపప్పును భక్తులకు అందించారు. దిగువ అహోబిలంలో రథోత్సవం చుట్టూ భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏ డి ఈ దొడ్ల రవికాంత్ చౌదరి, ఉప్పల ప్రసాదు, మల్లె వీరచంద్ర ,శేషు నాయక్ మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనియార్ / అడ్మినిస్ట్రేటివ్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.

## ఉత్సాహంగా హోలీ

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హోలీ పర్వదినాన కర్నూలు నగరంలోని పలు వీధులు రంగుల మయమయ్యాయి. హోలీ రంగుల పండగగా ప్రసిద్ధి పొందింది. వసంత కాలంలో ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా హోలీ పండుగను నిర్వహించుకుంటారు. ఉత్తరభారతదేశంలో అత్యంత వైభవంగా ఉత్సాహంగా నిర్వహించుకునే ఈ పండుగ ఇప్పుడు దక్షిణాదిన కూడా కనిపిస్తోంది. శుక్రవారం హోలీ పర్వదినాన్ని కర్నూలులోనూ అత్యంత ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. యువత రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. నగరంలోని వీధి వీధినా రంగులు చల్లుకున్న దృశ్యాలు కనిపించాయి. ఇక సాంప్రదాయబద్ధంగా శుక్రవారం రాత్రి కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశైలంలో కామదహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.





# నాయి బ్రాహ్మణుల అభివృద్దే ధ్యేయం...

**నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్**



**కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్:**నాయి బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ప్రత్యేక సమావేశంలో నాయి బ్రాహ్మణుల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందుకు అనుగుణంగా ఆదరణ-3 పథకానికి 2025-2026 బడ్జెట్లో 1000 కోట్లు కేటాయిచ్చిందని అలాగే సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కోసం 150 కోట్లు నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు అంతేకాకుండా దేవాలయాల్లో పాలకమండ సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తామని చెప్పడం గర్వించదగ్గ విషయం అన్నారు తీర్మానంలో రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులవృత్తి చేసుకునే వారి పైన వాయిద్య కళాకారుల పైన అకారణంగా కులం పేరుతో తిట్టడమే కాకుండా వారి పైన దాడులు చేస్తున్నారని అందుకే రక్షణ చట్టం కల్పించాలన్నారు. అలాగే నాయి బ్రాహ్మణ కమిటీ హాల్స్ నిర్మాణం కోసం ప్రతి మండలంలో స్థలం కేటాయించాలని తెలిపారు. దేవాలయంలో ఖాళీగా ఉన్న మంగళ వాయిద్య కళాకారుల పోస్టులు భర్తీ చేయాలని అదేవిధంగా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు మరియు పోలీస్ శాఖ బ్యాండ్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మున్సిపాలిటీలు, నగరాలలో, పంచాయతీలో ఏర్పాటుచేసిన షాపింగ్ కాంప్లెక్స్ లో నాయి బ్రాహ్మణులకు రాయితీలతో షాపులు కేటాయించాలని ఆదరణ పథకం ద్వారా ఇచ్చే పనిముట్లు ప్రస్తుత పరిస్థితులు అనుగుణంగా ఆధునిక పరికరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ప్రతి జిల్లాలో వాయిద్య కళాకారులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాల ద్వారా ఉత్తమ నైపుణ్యాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మహిళలకు బ్యూటీ పార్లర్లుకు, టైలరింగ్ ,అల్లికలకు, నైపుణ్యం పొందడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా ఐదు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారులకు ప్రతినెల 5000 పెన్షన్ ఇవ్వాలని బార్బర్ షాప్ లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ వృత్తి దారులకులకు ఉచిత భీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని విజయకుమార్ తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమాదేవి మరియు నియోజకవర్గ రాష్ట్ర డైరెక్టర్లు పాల్గొన్నారు.

## హలో మాల.. ఛలో తిరుపతిని జయప్రదం చేయండి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ఈనెల 23వ తేదీన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తిరుపతిలో జరగబోయే రాయలసీమ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని బేతంచర్ల పట్టణ ఆర్అండ్బి గెస్ట్ హౌస్ నందు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ దస్తగిరి రాయలసీమ అధ్యక్షులు బొల్లి మదిలేటి, పబ్బతి రామసుబ్బయ్య పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కరపత్రములను విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగ వ్యతిరేకంగా భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 341 విరుద్ధమని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న మనువాద బిజెపి పార్టీ దళితులను విడదీయాలని కుట్రలో భాగమని ఆరోపించారు. కావున హలొ మాల చలో తిరుపతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో మాల మహానాడు కార్యకర్తలు మరియు మహిళా సంఘాలు మాల ఉద్యోగ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మునిస్వామి ఎద్దుల సుధాకర్, వెంకటేష్, గల్లా రవికుమార్ ,బెల్లం తిరుమల, రామనాథం శివుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్యాపిలి, మేజర్న్యూస్:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో జనసేన నాయకులు, జనసైనికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల నాయకులు క్రిష్టిపాడు చంద్ర ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. జనసేన నాయకులు జక్కలచెరువు సురేష్, రంగస్వామి, సుధాకర్, రమేష్, జక్కల శీనున, శరత్, వెంకటరమణ, శేఖర్, జనసైనికులు పాల్గొన్నారు.

# సమైక్యతకు అద్దంపట్టే పండుగ హోలీ



హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :**రంగుల పండుగ హోలీ సందర్భంగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నెరవాడ దగ్గర ఉన్న ఆర్ ఆర్ పరివార్ దాబాలో ప్రవీణ్కుమార్, సుధీర్రెడ్డి, సునీల్రెడ్డి, తదితరులు ఏర్పాటు చేసిన హోలీలో ముఖ్య అతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంగా జరుపుకొనే హోలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, ఈ రంగుల పండుగు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వసంతకాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఫిరోజ్ భరోసా ఇచ్చారు. ఈ హోలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



హోలీ జరుపుకుంటున్న యువతీ, యువకులు

## క్రీడలకు ప్రాధాన్యత సంతోషకరం విద్యార్థుల తల్లిదండ్రులు



చెస్, క్యారమ్స్, క్రీడా సామాగ్రితో విద్యార్థులు

**వెల్దుర్తి, మేజర్న్యూస్:** చదువు ఒక్కటే ముఖ్యం కాదని, చదవుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యం అని భావించి, క్రీడల పట్ల విద్యార్థులు మొగ్గు చూపాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారిలో దాడి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా సామగ్రిని అందజేయడం ఎంతో సంతోషకరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సెలవు రోజులలో విద్యార్థులు ఆటల వైపు మొగ్గు చూపి, చదువుతోపాటు క్రీడలలో కూడా ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే సదుద్దేశ్యంతో వెల్దుర్తి బాలుర వసతి గృహానికి క్రీడా సామాగ్రిని అందజేసింది. దీంతో శుక్రవారం హోలీ పండుగ సెలవు రోజును విద్యార్థులు ఆయా క్రీడా సామాగ్రితో సరదాగా గడిపారు. వాలీబాల్, చెస్, షటిల్, క్యారమ్స్, టెనికాయిట్ వంటి తదితర ఆటలతో విద్యార్థులు తోటి స్నేహితులతో కలిసి గడిపారు.

## గ్లాకోమా వారోత్సవాలు సందర్భంగా

# ఉచిత కంటి వైద్య శిబిరం



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా క్రిస్టియన్ మిషన్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకనూరు గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నంద్యాలకు చెందిన కంటి వైద్య నిపుణులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో హేమంత్, కమలాకరు, రంగమ్మ,తదితరులు వృద్ధులకు కంటి పరీక్షలను నిర్వహించారు. గ్లాకోమా గురించి వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా ఒక రకమైన కంటి నీటి కాసుల సమస్య కారణంగా పైకి ఏమీ అనుమానం రానీయకుండానే క్రమంగా చూపును హరించి వేస్తుందని అన్నారు. ఆప్టిక్ నాడిని దెబ్బతీసి దృష్టిని కోల్పోవడానికి దారితీస్తుందని చికిత్స చేయకపోతే గ్లాకోమా దృష్టి కోల్పోయే అవకాశం ఉందన్నారు .కంటిలో ద్రవం సరిగా డయల్ కాకపోవడం వల్ల కంటిలో ఒత్తిడి పెరుగుతుందని అన్నారు ఈ పెరుగుతున్న ఆప్టిక నాడి దెబ్బతిని దృష్టి కోల్పోవడం జరుగుతుంది అన్నారు. సరిగా చికిత్స చేయకపోతే దృష్టి నష్టం తాత్కాలికం లేదా శాశ్వతంగా ఉండవచ్చునని అన్నారు కంటి లోపల ఒత్తిడి దృష్టి నష్టం క్రమంగా జరగకుండా ఆపేసే వీలు ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. అనంతరం వైద్య సిబ్బంది వృద్ధులకు మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించారు పరీక్షల అనంతరం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తామని చెప్పారు. నంద్యాల అమరావతి కంటి ఆసుపత్రి నందు ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మిషన్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు కేజీయ రాజారావు అభిలాష్ ఆంటోనికస్ లతోపాటు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సేయిల్‌లో విలీనం చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సేయిల్‌లో విలీనం చేయాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. ప్రభుత్వమే గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. గాంధీచౌక్‌లో 40 మంది కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేశారు. గత 11 ఏళ్ళుగా బీజేపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే సీఐటీయు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, గౌస్, తదితర సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

## అబాండం తాండ మహిళలకు చీరెలు పంపిణీ



**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** నంద్యాల మండలం అబాండం తాండలోని మహిళలకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వీడియో కాల్ ద్వారా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హోలీ పురస్కరించుకుని అబాండం తాండలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లంబాడీ మహిళలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగాతముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం ఇన్చార్జి నరహరి విశ్వనాథ్రెడ్డి, టీడీపీ నాయకురాలు శిల్పాప జ్యోతి, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామినాయక్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రమేశ్ నాయక్‌లు మాట్లాడుతూ హోలీ పండుగ సందర్భంగా ఎంపీ అబాండతాండలోని నిరుపేద 100మంది మహిళలకు చీరెలు పంపించడం ఆనందంగా ఉందన్నారు. ఈచీరెల పంపిణీలో లక్ష్మీబాయి, బాలమ్మ, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# స్వచ్ఛత నువ్వెక్కడ...



గతంలో తూతూ మంత్రంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



బస్టాండు సమీపంలో



ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారి పక్కన



సంత జూటూరు గ్రామంలో

**బండి ఆత్మకూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపి స్తోంది. పంచాయతీ సిబ్బంది తూతూ మంత్రంగా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇక్కడ చూసిన చెత్తాచెదారంతో ప్రతి గ్రామాలు దర్శనమిస్తు న్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రతినెల మూడవ శనివారం పడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం కూడా అభాస పాలవు తుంది. దీంతో అధికారులు కేవలం పారిశుధ్య కార్యక్ర మాలు చేస్తున్నట్లు ఫోటోలకు మాత్రమే ఫోజులిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో నేడు ప్రభుత్వం మరొక సారి చేపడుతున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్ర మంపై

**మేజర్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది....**

వివరాల్లోనికి వెళితే మండలంలో 20 గ్రామపంచాయతీలు 5 మజార గ్రామాలుఉన్నాయి. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి ఆయా గ్రామ పంచాయతీల నుంచి వివిధ రకాల నిధులను వినియోగిస్తున్నారు. ప్రతి ఏటా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నట్లు లక్షలలలో నిధులు ఖర్చు పెడుతున్నప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదు. దీంతో పేపర్లలో మాత్రమే లక్షల రూపాయల నిధులు ఖర్చు పెట్టినట్లు చూపించి ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నట్లు సమాచారం. దీంతో ప్రతి గ్రామంలో చూసిన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. డ్రైనేజీ కాలువలలో పూడిక తీయకపోవడంతో దోమల వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ క్రమంలో పేదలు తమ ఆరోగ్యం చూపించుకోవడానికి ప్రైవేటు ఆసుపత్రుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పేదలు వైద్యం చేయించుకోలేక ఎన్నో ఇబ్బందులు పడుతు న్నారు. అయినప్పటికీ అధికారులలో ఎటువంటి చలనం లేకపోవడంతో ప్రజలుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**ప్లాస్టిక్ వ్యర్థాలతో అల్లాడుతున్న గ్రామాలు.**

పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో బండి ఆత్మకూరు, సంత జూటూరు, ఏకోడూరు, ఈర్నపాడు, సింగవరం, నారాయణపురం, చిన్నదేవలాపురం తదితర గ్రామాలలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇందుకు ఉదాహరణగా బండి ఆత్మకూరులోని బస్టాండ్ సమీపంలోని కుందునది వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం ప్రధాన రహదారి పక్కనే దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రతిరోజు మండలానికి వచ్చే ఇతర శాఖ అధికారులు, ప్రజలు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. సంత జూటూరులో బస్టాండ్ నుంచి గ్రామంలోనికి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన పారిశుధ్య లోపం కళ్ళకు కనిపిస్తున్న అధికారులకు చీమకుట్టినట్లు కూడా కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సింగవరం, ఈర్నపాడు,కడమల కాలువ,రామాపురం,నారాయణపు రం, బరకల కాలనీ బండి ఆత్మకూరు గ్రామాలలో డ్రైనేజీలో పూడిక చేరింది.పంచాయతీ డ్రైనేజీలలో పూడిక తీయకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. దీంతో అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునేవారు. కరువయ్యారు.

**ఈరోజు కూడా ఫోటోలకు పరిమితం చేస్తారా.**


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఈ రోజైనా చిత్తశుద్ధితో నిర్వహిస్తారా.? లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెల మూడవ శనివారం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. అయితే అయితే గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎటువంటి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకుండా ఫోటోలకు పూజలిస్తూ పనులు చేసినట్లుగా చూపిస్తున్నారని ప్రజలు చెప్తున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక అధికారి చిత్తశుద్ధితో గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి ఉంచి పారిశుధ్య కార్యక్రమాలు ప్రతి గ్రామంలో సక్రమంగా అమలయ్యేలా చూడాలని కోరుతున్నారు. ప్రతినెల మాదిరిగానే ఇప్పుడు కూడా అదేవిధంగా ఫోటోలకు పోదులిస్తే మాత్రం ఊరుకునేది లేదని ప్రజలు చెప్తున్నారు. పారిశుధ్య కార్యక్రమాలపై ఆందోళన బాట చెప్పడానికి ప్రజా సంఘాల మద్దతుతో నిర్వహిస్తామని అల్టిమేట్ జారీ చేస్తున్నారు...

ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే శాఖ పరమైన చర్యలు.

**అబ్దుల్ రెహమాన్.. మండల ప్రత్యేక అధికారి.**

స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రతి గ్రామంలో అక్కడ బందీగా నిర్వహిస్తాం. దీనికి సంబంధించి అన్ని సూచనలు పంచాయతీ కార్యదర్శులకు వివరించాం ఎక్కడ పారిశుధ్య లోపం.. అక్కడ పరిశుద్ధ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టాలి. ఒకవేళ కొందరు అధికారులు కేవలం ఫోటోలలలో మాత్రమే పనులు చేసినట్లు చూపిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. తరువాత తాను ప్రత్యేకంగా విచారణ చేసి తప్పుడు నివేదికలు పంపించిన ఇబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# పకడ్బందీగా పదోతరగతి పబ్లిక్ పరీక్షలు



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 17 నుండి 31వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 517 పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో జిల్లా వ్యాప్తంగా 40,776 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. ఇందులో 31,410 రెగ్యులర్, 7038 ప్రయివేటు , 2328 ఓపెన్ టెంత్ విద్యార్థులు రాయనున్నారు. అన్నీ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు సెక్షన్ 163 బీయన్ యస్‌యస్ అమలు చేయనున్నారన్నారు. ఇప్పటికే 172 చీఫ్ సూపరింటెండెంట్లు, 172 డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1840 మంది ఇన్విజిలేటర్లు 7 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 12 మంది రూట్ అధికారులు, మరొక 12 మంది అదనపు రూట్ అధికారులు, 11 మంది సీ %-%సెంటర్ కస్టోడియన్ల నియామకం పూర్తి అయ్యిందన్నారు. పరీక్షకేంద్రాల సమీపంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేసేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. 8 సమస్యాత్మక కేంద్రాలున్నాయి. అవి జెడ్పీహెచ్ యస్ గార్గేయపురం, జెడ్పీహెచ్‌యస్ వసంతనగర్, జెడ్పీహెచ్‌యస్ ఉలిందకొండ, ఏపియంయస్ సి.బెళగల్, జెడ్పీహెచ్‌యస్ సీ బెళగల్, జెడ్పీహెచ్ యస్ దేవనకొండ, జెడ్పీహెచ్‌యస్ ఆస్పరి ఏ సెంటర్, జెడ్పీహెచ్‌యస్ ఆస్పరి బీ సెంటర్లు ఉన్నాయి. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. 6 కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అవి గార్గేయపురం, రామళ్ళకోట, ఉల్చాల, ఆస్పరి ఏ మరియు బి సెంటర్ ఏపియంయస్ గాజులదిన్నెలలో ఏర్పాటు చేశాము. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఏపియస్ ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని దాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి.పరీక్షా కేంద్రాలలో 24 గంటల విద్యుత్ మరియు తాగునీటి వసతి ఉంటుంది. ప్రతి పరీక్షాకేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అందుబాటులో మెడికల్ కిట్లు ఓఆర్‌యస్ పాకెట్లు ఉంటాయి. పరీక్షా కేంద్రాల వారీగా ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి అయ్యిందన్నారు. విధి నిర్వహణలో ఏ చిన్న ఘటన జరిగినా సస్పెన్షన్ వేటు తప్పదన్నారు. పోలీస్‌స్టేషనకు గట్టి బందోబస్తు మధ్య ప్రశ్నాపత్రాలు తరలిం చామన్నారు. పరీక్షల సందర్భంగా ప్రతి రోజూ ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## ఫాగింగ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కాల్వలను శుభ్రం చేసి ఫాగింగ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి అని సీపీఎం నాయకులు అన్నారు. శుక్రవారం ప్రజా చైతన్య యాత్రలో రెండవ రోజు పట్టణంలోని పలు కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. నడిగడ్డ, హరిజన పేట, నబీనగర్ ప్రాంతాలలో కాల్వలను సరిగ్గా శుభ్రం చేయడంలేదని అన్నారు. చెత్తను రోడ్లపైనే విచ్చల విడిగా వేయడం వలన దోమలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. త్వరితగతిన డ్రైనేజీలు శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచడంతో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రూ.200 వచ్చే కరెంటు బిల్లు రూ.500లకు పెరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. ప్రజలలో తిరుగుబాటు మొదలు కాకముందే ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అన్నారు. సూపర్ -6 ఇప్పుడు, రేపు, మాపు అంటూ వాయిదా వేస్తున్నారు తప్ప అమలు కావడంలేదని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజు వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు నరసింహులు, సీనియర్ నాయకులు తోట మద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఎన్ఎండి.ఫిరోజ్



గృహ ప్రవేశానికి హాజరైన ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం పద్మావతినగర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పెసల శ్రీకాంత్ గృహ ప్రవేశ కార్యక్రమానికి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఫిరోజ్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ దివంగత పెసల శ్రీనివాసులు శెట్టి కుమారుడు పెసల శ్రీకాంత్ గృహ ప్రవేశానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని ఫిరోజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఆర్యవైశ్యులు ఎల్లప్పుడు పాటుపడుతుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు సేవలు అందించడంలో ముందుంటారని, వారు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు బింగుమళ్ళ శ్యామ్‌సుందర్‌గుప్త, ఆర్యవైశ్య ప్రముఖులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయం..

# శ్రీ వివేకానంద ప్రవేటు పాఠశాల..?

- మౌళిక వసతులు కల్పించడంలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం
- తరగతి గదుల్లో బెంచీలు లేక నేలపైనే కూర్చుంటున్న విద్యార్థులు
- ఒకే ఒకమరుగుదొడ్డితో బాలికలు, బాలురు సతమతమవుతున్న వైనం
- విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ మేనేజ్ మెంట్
- పట్టించుకోని మండల విద్యాశాఖాధికారి
- త్రాగునీటికి నోచుకోలేని పాఠశాల విద్యార్థులు








**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామం లోని స్థానిక శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు కొనసాగుతుంది. ఈ పాఠశాల నందు సుమారుగా మొత్తం 160 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు తమ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. పాఠశాల నంద తగిన మౌలిక సదుపాయాలు లేక పోవడంతో విద్యార్థులు అనేక సమస్యలతో సతమత మవుతున్నాట్లు విద్యార్థులు,వారి తల్లిదం డ్రులు తెల్పుతున్నారు. పాఠశాల యాజ మాన్యం విద్యార్థుల నుండి అధిక ఫీసులు వసూలు చేస్తున్నారని, ఫీజులు వసూలు చేసినంతగా పాఠశాలలో మోళిక సదు పాయాలు లేవని విద్యార్థినీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఒకటవ తరగతి నుండి ఒకొక్క విద్యార్థి నుంచి ఒక సంవత్సరానికి రూ 5.500లు అలా 3.4.5.తరగతి విద్యార్థులు రూ 5వేల నుండి రూ7వేలువరకు ముక్కుపిండి వేలకువేలు ఫీజులు వసూలు చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు, పాఠశాలపై విద్యాశాఖ అధికా రులు కూడా తనిఖీలు చేయడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్రంగా విమర్శ స్తున్నారు. ముఖ్యంగా తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు లేకపో వడం వలన విద్యార్థులు నేలపై కూర్చొని విద్యాభ్యాసం చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదే విధంగా విద్యా ర్థుల కనీస సౌకర్యం మరు గుదొడ్లు లేకపో వడం దారుణం.కేవలం బాలికలుకు మాత్ర మే అతి చిన్న మరుగుదొడ్డి మాత్రం ఉంద ని బాలురుకి మాత్రం మరుగు దొడ్డి లేక పోవడంతో వారంతా పాఠశాల బయటకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం పరస్తున్నారు. అలాగే పాఠశాల తరగతి గదుల్లో కరెంటు లేక పోవడం. ఫ్యాన్లు కూ డా లేక పోవడం పైన రేకులు షెడ్ కావ డం వలన వేసవిలో తరగతి గదుల్లో విద్యా ర్థులు కింద కూర్చొ ని ఉండడంతో పలువు రు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవు తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల విద్యా శా ఖాఅధికారు లు స్పందించి శ్రీ వివేకానంద పాఠశాలలో మౌళిక సదుపా యాలు కల్పిం చాలని లేని పక్షంలో పాఠశా ల యాజమా న్యంపై చర్య లు తీసుకోవాలని లేదా రద్దు చేయాలని అటు విద్యార్థులు. వారి తల్లిదం డ్రులు. విద్యార్థి సంఘాల నా యకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. **వివరణ :** కల్లుకుంట గ్రామంలో ఉన్న శ్రీ వివేకానంద పాఠశాల లో నెలకొన్న సమస్య లపై మేజర్ న్యూస్ రిపోర్టర్ మండల విద్యాశాఖ అధికారిణి సువర్ణ సునీలియం ను వివరణ కోరగా అం దుకు అమె మాట్లాడుతూ శ్రీ వివేకానంద పాఠశాలలో తనిఖీలు నిర్వహించి యాజ మాన్యంనుపైతగు చర్యలు తీసుకుంటామని అమె సమాధానం ఇచ్చారు.

## నెరవాటి ఆసుపత్రిని ప్రారంభించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే, ఎంపీ





నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లో నూతనంగా నిర్మించిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా నెరవాటి కుటుంబ సభ్యులకు, ప్రత్యేకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త నెరవాటి సత్యనారాయణ, డాక్టర్ నెరవాటి వినోద్‌కుమార్, డాక్టర్ నెరవాటి అరుణకుమారి, డాక్టర్ సుమన్, డాక్టర్ ఫాతిమాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, పోచా బ్రహ్మానందరెడ్డిబలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలకు అందుబాటులో నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లో నూతనంగా 100పడకల సామర్థ్యం ఉన్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈఎన్‌టి ఇన్‌ఫెర్టిలిటీ, గైనిక్ ఆర్థో తదితర స్పెషలైజేషన్ కలిగిన వైద్య సేవలను అందించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెట్రోనగరాలకు వెళాల్సిన అవసరం లేకుండా నంద్యాలలో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని రావడం అభినందనీయం అన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ విధులు మినహాయించాలి



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయు నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 17వ తేదినుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ విధులు నుండి దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్న వారిని, గర్భిణీలుగా ఉన్న ఉపాధ్యాయు నీలను, పాలు తాగే పిల్లలున్న ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నుండి మినహాయించాలని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ సభ్యులు మహాదేవప్ప, ఎస్టీయుజిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు చింతకుంట రామకృష్ణ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం ఎంఈఓ-2 అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. సుధాకర్ బాబు, సీనియర్ నాయకులు సూర్యుడు, అబ్దుల్ నభీ, చిరంజీవి, ప్రభన్న, నాగభూషణం, కాంతరావు, నాగరాజు, మనోహార్, ఆంజనేయ, తదితరులు పాల్గొన్నారు.

## " నేను సైబర్ స్మార్ట్ " పై అవగాహన కార్యక్రమాలు



**కర్నూలు,క్రైం ,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ నూతనంగా శ్రీకారం చుట్టిన " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమం పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశా లలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల బారిన పడకూడదని కరపత్రాలు, లఘు చిత్రాలతో వివిధ కళాశాలలు, పాఠశాలలు , పట్టణాలు, గ్రామాలలో ప్రజలకు, విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించనున్నామని, డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేమనున్నామని అన్నారు.సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగు తుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.inలో బాధితుల వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

## నవోదయం 2.0 ప్రచార రథం ప్రారంభం



రథాన్ని ప్రారంభించిన జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు

**కర్నూలు,క్రైం ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారాయిని సమూలంగా నిర్మూలించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కు ప్రజలలో అవగాహన కల్పించాలనే సంకల్పంతో శుక్రవారం కర్నూలు ఎక్సైజ్ కాంప్లెక్స్ ఆవరణంలో కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రచార రథం జిల్లాలోని 110 నాటుసారా ప్రభావిత గ్రామాలలో సంచరిస్తూ నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను మరియు నాటు సారాయిని మానుకోవాలని సంకల్పించే నేరస్తులకు కల్పించే ప్రత్యామ్నాయ ఉపాధి గురించి తెలియజేస్తూ అవగాహన కల్పిస్తుందన్నారు. నేడు కర్నూలు పట్టణంలోని సారా ప్రభావిత ప్రాంతాలైన బంగారు పేట మరియు బుధవారపేటలలో ప్రచార రథం కలియ తిరిగిందన్నారు. ఏఈఎస్‌లు శ్రీ రాజశేఖర్ గౌడ్ మరియు రామకృష్ణారెడ్డి మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు చంద్రహాస్ రాజేంద్రప్రసాద్ మరియు ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీకి స్వాగతం



ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండేకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణం లోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండేకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.

# అహెూబిలంలో రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గంగుల



ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న గంగుల

**అళ్లగడ్డ ,మేజర్‌న్యూస్ :** ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో అహెూబిలంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలుగా నిలుస్తున్నాయి. దిగువ అహెూబిలంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆళ్లగడ్డ మాజీఎంఎల్ఏ గంగుల బ్రిజేంద్రారెడ్డి. యువనేతలు గంగుల పణిక్రిష్ణారెడ్డి, గంగుల భరత్రెడ్డి మొదటిరోజైన శుక్రవారం పాలపండ్ల వృషభరాజముల బలప్రదర్శనపోటీలను ప్రారంభించారు. ఈ పోటీలతో వివిధ ప్రాంతాల మంచి అహెూబిలం చేరుకున్న వృషభరాజములు, పలువురు ప్రముఖులు, తిలకించేందుకు వచ్చిన వారితో అహెరీబిలం మంచి దొరకొట్టాలకు వెళ్లే ప్రాంతంలో ఏర్పాటుచేసిన ప్రాంగణం కళకళలాడింది. దైవదర్శనార్థం అహెూబిలం చేరుకున్న భక్తులు వృషభరాజముల బలప్రదర్శన పోటీలను తిలకించి సంప్రదాయాల పరిరక్షణ కుకృషి చేస్తున్నవారినిఅభివందించారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో ఈ పోటీలు నిర్వహించి అందరిలో ఉత్సాహం నింపాలని వారు కోరారు. పాలవండ్లసైజువృషభరాజములకు మొదటిబహుమతి క్రింద రూ.40 వేలు, కేటగిరి విభాగం క్రింద మొదటిబహుమతి రూ.50 వేలు అందించడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వృషభరాజముల యజమాములు ఈ పోటీల్లో పాల్గొని తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు శనివారం నాడు క్యాటగిరి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి డైరెక్టరు నాసారీవెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ మండలాధ్యక్షుడు గజ్జెలరాఘవేంద్రారెడ్డి. దామోదర్రెడ్డి. చింతకుంట శివనాగిరెడ్డి, ఆళ్లగడ్డ మండల ఉపాధ్యక్షులు నాసారివరసింహ ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించండి.. సి. ఐ ప్రవీణ్ కుమార్

**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారస్తులు ప్రజలు వాహనదారులు సహకరించాలని బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై దుగ్గిరెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం నాడు డొన్ డిఎస్పి పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని వ్యాపార దుకాణ దారులతో సమావేశాన్ని సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై దుగ్గిరెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా దుకాణా దారులు పగలు పూట సరుకులను వాహనాల నుండి దించుకోవడం తరలించడం చేయరాదని, రాత్రి సమయంలో 09 గంటల తరువాత ఉదయం 08 గంటల లోపల వాహనాల నుండి తమ తమ సరుకులను దుకాణంలోకి చేర్చుకోవాలని వారు సూచించారు. ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా ఆస్థానం రోడ్డు, జిఎం టాకీస్, రూరల్ సిఐ సర్కిల్ పాత బస్టాండ్ తదితర ప్రాంతాలలో కొంత రద్దీగా ఉంటుందని ఆ ప్రాంతాలలో భారీ వాహనాలు నిలపరాదని దుకాణదారులకు సిఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో దుకాణ నిర్వాహకులు పోలీసులు పాల్గొన్నారు.



వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

# సెగ రేపుతున్న ఎండలు



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మార్చి నెల రెండవ వారంలోనే సూరీడు సెగ రేపుతున్నాడు. మండుతున్న ఎండలతో జనం అల్లల్లాడుతున్నారు. నాలుగు రోజులుగా పగటి పూట ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోయాయి. పగటి పూట ఉష్ణోగ్రత అప్పుడే 41 డిగ్రీలను దాటిపోయింది. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వేసవి తొలి రోజుల్లోనే భానుడు ఇంతలా భగభగ లాడిపోతుండడంతో రానున్న రెండు నెలల్లో ఉష్ణోగ్రతల తీవ్రత ఇంకెలా ఉంటుందోనన్న భయం ప్రజల్లో కనిపిస్తోంది. శుక్రవారం పగటి పూట ఉష్ణోగ్రత 41.2 డిగ్రీలుగా నమోదైంది. వారం రోజుల క్రితం ఇదే రోజున 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఆదివారం 39.5 డిగ్రీలకు, సోమవారం కాస్త తగ్గి 36.8 డిగ్రీలకు, మంగళవారం 37.4 డిగ్రీలకు, బుధవారం 39.2, గురువారం 40.1గా నమోదు అయ్యింది. ఫలితంగా కర్నూలు లాంటి ప్రధాన నగరాల్లో మధ్యాహ్నం ప్రధాన రహదారులు కర్ఫ్యూ వాతావరణంలో కనిపిస్తున్నాయి. కర్నూలు నగరంలో పద్మవ్యూహాన్ని తలపించేలా ట్రాఫిక్ సమస్య ప్రతి రోజూ దర్శనమిస్తోండగా, ఇప్పుడు పగటి పూటనే రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. తప్పని సరిగా బయటకు రావాలసి వస్తే గొడుగులు పట్టుకుని, టోపీలు పెట్టుకుని కనిపిస్తున్నారు. పుచ్చకాయలకు డిమాండ్ బాగా పెరిగింది. శీతల పానీయాలకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే ఎక్కడా మంచినీటిని అందించే చలివేంద్రాలు కనిపించడం లేదు. నిరుడుతో పోలిస్తే ఎండల తీవ్రత మార్చి నెలలోనే పెరిగిన నేపథ్యంలో కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు తక్షణం చలివేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అలాగే చలువ పందిళ్లను ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా, కర్నూలు జిల్లా పశ్చిమ భాగంలో అప్పుడే మంచినీటి ఎద్దడి ప్రారంభమైంది. చాలా చోట్ల గుక్కెడు నీటి కోసం కిలో మీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఖాళీ బిందెలతో మంచి నీటి కోసం కిలోమీటర్ల పొడవున క్యూలు దర్శనమిస్తున్న గ్రామాల సంఖ్య పెరిగిపో తోంది. తాగునీటి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఏర్పాటు చేసిన సమీక్షలు పెద్దగా ఫలితాన్ని ఇవ్వడం లేదు. దేవనకొండ, ఆలూరు, పత్తికొండ, కోసిగి, పెద్దకడుబూ రు, గోనెగండ్ల తదితర మండలాల్లో తాగు నీటి ఎద్దడి ప్రజలను భయపెడుతోంది. వేసవి పూర్తయ్యేలోగా గుక్కెడ మంచినీటి కోసం ఎన్ని కష్టాలు పడాల్సి వస్తుందోనన్న ఆందోళన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

# నాటు సారా దుష్ప్రభావాల పై అవగాహన

**గడివేముల మేజర్ న్యూస్:** జిల్లా ప్రొహిబిషన్ మరియుఎక్సైజ్ అధికారి, నంద్యాల్ రవి కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల్ పరిధిలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గడివేముల మండలంలో చిందుకూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ అనసూయమ్మ మరియు గ్రామ పెద్దల ఆద్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. నాటు సారాయి దుష్ప్రభావాలు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం తో పాటు నవోదయం 2.0 సంబందించిన పంప్లెట్ లను గ్రామం లో ప్రజలకు పంచుతూ నాటు సరయికి దూరంగా ఉండమని అవగాహన కల్పించారు. నాటు సారాయి, డ్రగ్స్ కి సంబంధీచిన ఏ సమాచారము అయిన తెలుపాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేయవచ్చునని మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, నంద్యాల్ - 9440902586 ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, నంద్యాల్- 7989409125 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.



# ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

**బనగానపల్లె రూరల్ ,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని నందివర్గం గ్రామానికి చెందిన ఊసల్ల ఉమామహేశ్వరి వయసు 17 సంవత్సరాలు తండ్రి ఊసల్ల రంగస్వామి అనే బాలిక పాణ్యం ప్రభుత్వ కళాశాల నందు ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్నది. గత 13 వ తేదీన ఉదయం 08.00 గంటల సమయంలో కళాశాల నందు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష రాసి వస్తానని తెలిపి ఇంటి నుండి బయలుదేరింది. మధ్యాహ్న సమయమైన ఇంకా ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు కళాశాల నందు, చుట్టుపక్కల గ్రామాలలో, బంధువుల వద్ద విచారించగా ఎటువంటి ఆచూకీ తెలియ రాలేదు. ఈ విషయమై బాలిక తల్లి ఊసల్ల లచ్చమ్మ వయసు 48 సంవత్సరాలు ఈ దినం నందివర్గం పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్సై సార్ గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈనెల 18న స్వాతి నక్షత్ర వేడుకలు



నరసింహస్వామి ఫైల్ ఫోటో

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని రవలకొండ మీద వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి నందు 18న తేదీ మంగళవారం స్వాతి వేడుకలు జరుగునని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపకులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి శ్రీ బాలిశెట్టి పావన నరసింహమూర్తి విలేక రులసమావేశంలో తెలియజేశారు. స్వాతి రోజు ఉదయం నుండి తులసీదళాలతో అర్చనలు, అభిషేకాలు మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించబడుతుందని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని మసీద్ -ఏ-మామూర్ నందు శుక్రవారం 24వ వార్డు వైస్సార్సీపీ నాయకులు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. వారి ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందు కు కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ హాజరై ప్రార్థనలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేతి వ్రాతతోనే పరీక్షలలో మంచి మార్కులు



హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ రాజశేఖర్కు సన్మానం చేస్తున్న మోడల్స్కూల్ ఉపాధ్యాయులు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** చేతి వ్రాత బాగుంటే పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చునని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహెూనా పర్వీన్, హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మోడల్స్కూల్ నందు ఒక్కరోజు హ్యాండ్ రైటింగ్ కోచింగ్ ను ట్రైనర్ రాజశేఖర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైటింగ్లో తీసుకోవాలసిన మెలుకువలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగావారు మట్లాడుతూ చేతి రాత మార్చుకుంటే వారి భవిష్యత్ మార్చుకున్నట్లు నని పిల్లలు చదువుకే పరిమితం కాకుండా చేతి రాత కూడా మార పచ్చకోవాలని వారు కోరారు. అనంతరం హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ రాజశేఖర్ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి ఒంటిపూట బడులు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు శనివారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నీలకంఠ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శనివారం నుంచి ఉదయం 7:45 నుంచి మధ్యహ్నం 12:30 వరకు తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఆ సమయంలో పిల్లలను పాఠశాలకు పంపేవిధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా పెరగడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రమాదవశాత్తు కారు బోల్తా..ఒకరికి గాయాలు

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండలం లోని మద్దూరు మెట్ట సమీపంలో 40 వ జాతీయ రహదారి పై కారు బోల్తాపడి ఒకరు గాయపడ్డ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం అలంపూరుకు చెందిన కుటుంబ సభ్యులు తిరుపతికి కారులో వెలుతుండగా మద్దూరు మెట్ట సమీపంలో 40 వ జాతీయ రహదారి పై అదుపు తప్పి బోల్తా పడి పొలాల్లోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో జయమ్మ అనే మహిళ గాయపడింది. గాయపడ్డ జయమ్మను టోల్ప్లాజా అంబులెన్స్లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులుసంఘటన స్థలానికి చేరుకునివిచారణ చేపట్టారు.





# ఘనంగా హెూలీ వేడుకలు




రంగులు చల్లుకుంటున్న యువత, సేవాలాల్ గుడిలో నృత్యం చేస్తున్న గిరిజనలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హెూలీ పండుగలో ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని ఆనందపడతారు. మండలం లోని ముత్యాలపాడు తాండా, కేపీ తాండా, ఓజి తాండా గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు మోదుగ పువ్వు తో తయారుచేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ జరుపుకున్నారు. గిరిజనులు నృత్యాలు చేసుకుంటూ హెూలీ పండుగ సందర్భంగా ఆనందంగా సరదాగా గడిపారు. కెపి తాండ నాయకులు రామ్ లా నాయక్ లక్ష్మీ బాయ్, లక్ష్మమ్మ భాయ్, శ్రీరామ నాయక్, గోవింద నాయక్, మునయ్య నాయక్, రాందాస్ నాయక్, భోజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులు, పరిరక్షణపై అవగాహన అవసరం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ నాగమణి

**డోన్, మేజర్‌న్యూస్ః** వినియోగదారులు వారికి ఉన్నటువంటి హక్కులు, పరిరక్షణపై అవగాహన ఉండాలని తహశీల్దార్ నాగమణి అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా డోన్ తహశీల్దార్ నాగమణి చేతుల మీదుగా సీనియర్ సిటిజన్ కన్స్యూమర్ యాక్ట్ కరపత్రాలను రాష్ట్ర క్యాప్‌కు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇమెయిల్ దాసరి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణల ఆర్థిక సౌజన్యంతో ముద్రించిన కరపత్రాలను శుక్రవారం తహశీల్దార్ నాగమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, పరిరక్షణ వినియోగదారులు తెలుసుకుంటే వ్యాపారస్తుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కావున కొన్న ప్రతి వస్తువుకు వినియోగదారులు తప్పకుండా రశీదు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూస్ ఎడిటర్, ఎండి ఈశ్వర్‌రెడ్డి, వినియోగదారుల రక్షణసంఘం అధ్యక్షులు ఏఈ.నాగరాజులు పాల్గొన్నారు.

## కియా సిరోస్ నూతన కారు ఆవిష్కరణ



కియా సిరోస్ నూతన కారునుఆవిష్కరిస్తున్న ఆర్‌డిఓ విశ్వనాథ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** యంజీ బ్రదర్స్ కియా సిరోస్ నూతన కారును నంద్యాల ఆర్ డి ఓ విశ్వనాథ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రామాంజనేయులు, టీం లీడర్ నవీన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా షోరూం యంజీ బ్రదర్స్ షో రూమ్ సేల్స్ మేనేజర్ రామా ంజనేయులు మాట్లాడుతూ కియా సిరోస్ కారులో అత్యాధునిక సదుపాయాలున్నాయన్నా రు. రోబస్ట్ 20,స్టాండర్డ్ సేఫ్టీ ప్యాక్, 2వ వరుసలోని సీట్లు రీసైక్లిన్, స్లైడ్ వెంటిలేషన్, డ్యూల్ పాన్ సన్రూఫ్, హార్మన్ కార్డన్‌ప్రిమియంలో 8 స్పీకర్లలతో అత్యాధునిక మ్యూజిక్ సిస్టమ్,30 ఇంచ్ల ట్రినిటీ డిస్ప్లేతో కారు నావిగేషన్, స్ట్రీమ్ లైన్ డోర్ హ్యాండిల్స్ను అందిం చడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏడిఏఎస్ లెవల్ 2తోపాటు16 అటానమస్‌ఫ్యూచర్లను అందుబాటులోకితీసుకొచ్చినట్లు తెలిపారు. ఫ్యూచర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. 8 రంగులలో ఈ కారు అందుబాటులో ఉందనిపేర్కొన్నారు. త్వరలో ఎం జి బ్రదర్స్ కియా కార్ షో రూమ్‌ను నంద్యాలలో త్వరలో ప్రారంబించనున్నట్లు తెలిపారు.

## హుస్సేనాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జనసేన పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ భవిష్య త్తులో రాష్ట్రాన్ని ఏకదాటి పైన నడిపించే వ్యక్తి జనసేన అధినేత కూటమి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రమేష్ మోహన్ కిషోర్ రబ్బాని సురేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో రజకుల సమావేశం

**-సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రజక కార్పొరేషన్ చైర్మెన్ సావిత్రి.. -భారీగా హాజరైన రజకులు**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు రజక సంఘాల నాయకులు కలిసికట్టుగా రజకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు వేల మంది రజకులతో సంజీవనగర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీర్యాలీని నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దోబీగాట్లకు ఐదు లక్షల మాత్రమే ఇచ్చేదని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. నంద్యాలలో మాడ్రన్ దోబీగాట్ల ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీల లోని షాపింగ్ కాంప్లెక్స్‌లలో దోబిల కోసం స్టీమ్ ఐరన్ చేసుకునేందుకు ప్రస్తుతం 150 యూనిట్లు మాత్రమే ఉచితంగా ఇచ్చేవారని కానీ కూటమి ప్రభుత్వంలో 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రజకుల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం లో రజకవృత్తిదారుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రజకులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రజక కుటుంబాలకుదోబి ఘాట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తున్నారన్నారు. రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతామన్నారు. నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకుల వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యంగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు శ్రీరాములు ,నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ నాగరాజు , ట్రెజరర్ లు రామకృష్ణ ,సిమెంట్ మద్దిలేటి , సీడ్స్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోనిజనసేనపార్టీ కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి పోరాటాలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేడు పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో తొలిసారి ఉత్సవం జరుగుతుందన్నారు. సభకు మహా కుంభమేళా రీతిలో అక్కడికి విచ్చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ తాలూకా మైనార్టీ మాబు హుస్సేన్, సిరివెళ్ల మండల నాయకులు పెసరాయి చాంద్ భాష , ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల బాబు, రుద్రవరం నాయకులు డేవిడ్, ఆళ్లగడ్డ టౌన్ నాయకులు రంగస్వామి, నాగేంద్ర, సాధక్ , హుస్సేన్ ,డాలు రత్నమయ్య, దూదేకుల గురప్ప, ఇరిగెల,జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీ కాలనీలో అడుగడుగునా సమస్యలే

● ఆదోని సీపీఎం పార్టీ నాయకులు



సిపిఎం నాయకులకు చెత్తా చెదారం, ముళ్ల కంపలను చూపిస్తున్న కాలనీవాసులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'ఆదోని పట్టణం శివారు ప్రాంతమైన మైనార్టీ కాలనీలో అడుగడుగునా సమస్యలు తాండవిస్తున్నాయి' అని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కమిటీ సభ్యులు వీరేష్, ఖాన్ లు అన్నారు. స్థానిక సమస్యలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం వారు మైనార్టీ కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ మైనారిటీ కాలనీ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అయిందన్నారు. అయితే ఇక్కడ నివాసముండేవారు నేటికీ మౌలిక వసతులకు నోచుకోలేదన్నారు. కాలనీలో దాదాపు 200 కుటుంబాల వారు నివాసముంటున్నా.. ఈ కాలనీకు వెళ్లేందుకు ప్రధాన రోడ్డు కూడాలేని దుస్థితి ఉందన్నారు. అంతేకాకుండా చెత్తాచెదారం, ముళ్ల కంపల మధ్యన పాములు, విష పురుగుల వంటి వాటితో ఇక్కడి కాలనీ వాసులు కలిసి జీవించాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గర్భిణీలు, పిల్లలు పౌష్టికాహారం కోసం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు రెండు కిలోమీటర్ల వరకు నడవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాలనీకు సరఫరా అవుతున్న మంచినీటి పైపులైన్ లీకేజీలతో నీరు వృధా అవుతున్నా తమకేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇక్కడి కాలనీవాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నా.. నాయకులు గానీ, అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని మైనార్టీ కాలనీలో వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎక్బాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శరీన్‌నగర్‌లో వ్యక్తి దారుణ హత్య

**కర్నూలు క్రైం మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని శరీన్‌నగర్‌లో నివాసముంటున్న సంజన్న అనే వ్యక్తిని ప్రముఖ రౌడీషీటర్ వ్యక్తిని దారుణ హత్య చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..కర్నూలు నగరంలోని శరీన్‌నగర్‌లో నివాసముంటున్న సంజన్న 60 సం,,లు శుక్రవారం రాత్రి స్థానిక సద్గురు గుడికల్లు అల్లిపీరా స్వామి మందిర భవనంలో సంజన్న అతని అనుచరులు కూర్చుని ఉండగా ఇతని ప్రత్యర్థి అయిన ప్రముఖ రౌడీషీటర్ అంజి అలియాస్ రామాంజనేయులు అనే వ్యక్తి మరో ఐదు మందితో కలిసి మందిరంలో ఉన్న సంజన్నను బయటకు లాగి కత్తులు,కొడవళ్ళు,కట్టెలతో తల పై కొట్టడంతో తీవ్ర సంజన్నకు తీవ్ర రక్త గాయాలైయ్యాయి. చనిపోయాడని భావించిన రౌడీషీటర్ అతని అనుచరులు అక్కడి నుండి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న అతని కుటుంబ సభ్యులు ఆలయ ప్రాంగణంలో రక్తపు మడుగులో పడిన సంజన్నను హుటాహుటీనా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర గాయాల పాలైన సంజన్నకు చికిత్స అందిస్తుండగా కోలుకోలేక లరగంట లోపే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాల్గవ పట్టణ పోలీసులు,మూడవ పట్టణ సిఐ తాలుకా సిఐలు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి హత్యకు పాల్పడిన రౌడీషీటర్ అంజి,అతని అనుచరుల కోసం వేట ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన సంజన్న భార్య గతంలో శరీన్‌నగర్ కార్పొరేటర్‌గా ఉండగా,ప్రస్తుతం అతని కుమారుడు వైసీపీ పార్టీ తరపున కార్పొరేటర్‌గా గెలిచి టీడీపీలోకి చేరినట్లు సమాచారం. అయితే హత్యకు గురైన సంజన్న టీడీపీ పార్టీకి చెందిన వారు కాగా హత్య చేసిన రౌడీషీటర్ కూడ టీడీపీ పార్టీకి చెందిన వారే..అయిన గత కొంత కాలంగా వీరిద్దరి మధ్య శరీన్‌నగర్‌లో ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఒకరి పై ఒకరు కేసులు పెట్టుకుంటూ తరచుగా గొడవలు పడుతున్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం. హత్యకు గల కారణాలు ఆధిపత్య పోరా.. అక్రమ సంబంధమా..? అన్నది ఛేదించే పనిలో పోలీసులు నిమగ్నులైయ్యారు. ఆసుపత్రి వద్ద మృతి చెందిన సంజన్న అనుచరులు అతని మరణాన్ని జీర్ణించుకోలేక ఆసుపత్రి వద్ద గందరగోళం చేస్తూ ఉండడంతో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ప్రత్యేక బలగాలను కేటాయించడంతో పాటు శరీన్‌నగర్‌లో కూడా ఎలాంటి గొడవలు జరుగకుండా ఉండేందుకు పోలీసు బలగాల పహార ఏర్పాటు చేశారు. హత్యకు గురైన సంజన్న ,హత్య చేసిన రౌడీషీటర్ అంజి ఇద్దరు శరీన్‌నగర్‌కు చెందిన వారే కావడంతోఎప్పుడు ఏం జరుగుతుందోనన్న అనుమానంతో శరీన్‌నగర్ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



హత్య జరిగిన మందిరం దృశ్యం

సూర్య



## పట్టపగలు చోరీ..



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సాయిబాబా గుడి, పెట్రోల్ బంక్ ప్రాంతాలలోని చర్చి వద్ద నివాసం ఉంటున్న గోనవరం ప్రసాద్ ఇంట్లో శుక్రవారం పట్టపగలు దుండగులు చోరికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ప్రసాద్ కుటుంబ సభ్యులు కర్నూలుకు వైద్య చికిత్స కోసం వెళ్ళారు. దీంతో ఇంట్లో ఎవ్వరు లేరని తెలుసుకున్న దుండగులు ఇంటిలోకి ప్రవేశించి బీరువాను పగులగొట్టి బంగారు, నగదును ఉపహరించారు. దీంతో ఇంటి తలుపులు తెరచి ఉండడంతో ఇంటి పక్కన ఉన్నవారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో జలదుర్గం ఎస్సై నాగార్జున సంఘటన స్థలానికి చేరుకొని చోరి జరిగిన విషయంపై ఆరా తీసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# మోసం చెయ్యడమే జగన్ జీవిత లక్ష్యం

- యవతను నట్టేట ముంచిన ఘనత ఆయనదే
- యువత, నిరుద్యోగులకు మేలు చేసేది మా ప్రభుత్వం మాత్రమే
- ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి

**డోన్, మేజర్ న్యూస్ :** ప్రజలను మోసం చెయ్యడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరితేరిపోయారని డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. అయిదేళ్ల పాలనలో యువతను నట్టేట ముంచారని మండి పడ్డారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సింది పోయి వారికి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సులభంగా లభించేలా చేశారని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోగా జగన్ ధన దాహానికి, కమీషన్ల కక్కుర్తి ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రానికి తరలి పోయాయని గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఉపాధి పథకాలు దూరం చేసి ఆ నిధులు మొత్తం పక్కదారి పట్టించారన్న విషయం అందరికీ తెలుసన్నారు. ఆయన పరిపాలనలో నిరుద్యోగం 24శాతం పెరిగి దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానానికి చేరిందన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 2014-2019లో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇచ్చారని, అదే జగన్ అయిదేళ్ల పాలనలో కేవలం 9 లక్షల మందికి మాత్రమే ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అందులో కూడా రూ.4271కోట్ల మేర ఆయన బకాయి పెట్టి పదవి నుంచి దిగిపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అయిన 2014 నాటికి రాష్ట్రంలో కేవలం 5వేల ఐటీ ఉద్యోగ అవకాశాలు ఉంటే వాటిని 2019 నాటికి 35 వేలకు పెంచిన ఘనత నాటి ఐటీ మంత్రిగా పని చేసిన నారా లోకేష్ కు దక్కుతుందని కోట్ల అన్నారు. గత 9 నెలల కాలంలో రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్శించారని వాటి ఫలితాలు త్వరలోనే ప్రజలకు అందుతా యన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో 16వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చగలిగే శక్తి ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.



ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

## కాశినాయన జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకొనే బాధ్యత అందరిది

-వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి


**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కులమత బేధాలు లేకుండా దశాబ్దాల తరబడి ప్రతిరోజు వేల మందికి అన్నప్రసాద వితరణ చేస్తూ ఆకలితీరుస్తున్న అవధూత శ్రీశ్రీశ్రీ కాశినాయన జ్యోతి క్షేత్రం అనుమతుల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా కాశనాయన భక్తులకు అటవీ శాఖ అధికారులకు మధ్య నెలకొన్న గందరగోళ పరిస్థితి అందరికి తెలిసిందేని విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టెక్కెలో ఉన్న విహెచ్‌పి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 7వ తేదీన జ్యోతి క్షేత్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన శౌచాలయాలను అటవీ శాఖ అధికారులు కూల్చివేయడం జరిగిందని, అక్కడ నెలకొన్న ఆందోళనకర పరిస్థితులకు క్షమాపణ కోరుతూ మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ఆ నిర్మాణాలను సొంత నిధులతో పునర్నిర్మిస్తామని ట్విట్టర్ ద్వారా పంచుకోవడాన్ని విహెచ్‌పి స్వాగతిస్తుందన్నారు. ఈనెల 13వ తేదీన విహెచ్‌పి మార్గదర్శక మండలి సభ్యులైన శ్రీశ్రీ విరజానంద స్వామి ఆశీస్సులతో ఢిల్లీకి బయలుదేరిన ప్రతినిధి బృందం కేంద్ర అటవీ శాఖామంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి జ్యోతి క్షేత్రం విశిష్టతను వారి ముందు ఉంచగా వారు సానుకూలంగా స్పందించి 5 హెక్టార్ల భూమిని జ్యోతి క్షేత్రానికి కేటాయిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తామని తెలిపారు. విహెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రితో జ్యోతి క్షేత్ర ప్రతినిధి బృందం కలవడానికి విశేష కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతి క్షేత్ర ప్రతినిధి బృందంలో భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ సందీప్, బద్వేలు తెదేపా ఇన్‌చార్జి రితీష్‌రెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, సింగారెడ్డి రామచంద్రరావు, కడప పార్లమెంట్ కన్వీనర్ సుబ్బరాయుడు, ఉమాకాంతరెడ్డి, నాగరాజు, నాగేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి

## హోలీ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** హోలీ పండుగ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావలి ఆల్ఫ్రెన్స్ పట్టణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమోరాల ద్వారా బందోబస్తు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై విజయానికి సంకేతంగా నిర్వహించేదే హోలీ పండుగ అని అన్నారు. ఈ రంగుల పండుగ మన జీవితాలు ఆనందం, శాంతిని నింపాలని అన్నారు. పండుగను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని, ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, హానీ కలిగించకుండా రంగులు చల్లుకోవాలని అన్నారు. రసాయన రంగులకు దూరంగా ఉండాలని సూచించారు. అదే విధంగా మహిళల పట్ల అగౌరవంగా, అసభ్యకరంగా ప్రవర్తించకుండా, ఇబ్బంది పెట్టకుండా ఉండాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజల భద్రత కోసం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ఎక్కడా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఫికెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు బ్లూకోల్ట్స్ వాహనాలతో మూవింగ్ చేయడం, డ్రోన్ కెమోరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



సీసీ కెమోరాలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న పోలీస్

## పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో..
# సంస్కృత అధ్యయన కేంద్రం

- సులభమైన పద్ధతిలో సంస్కృతం నేర్పించే కార్యక్రమానికి శ్రీకారం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సులభమైన పద్ధతిలో సంస్కృతం నేర్పించే కార్యక్రమానికి కర్నూలు నగరంలోని జి.పుల్లారె డ్డి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మారింది. న్యూ ఢిల్లీకి చెందిన కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సంస్కృత అధ్యయన కేంద్రం కర్నూలులో ప్రారం భమైంది. భాషలన్నిటికి జనని లాంటి సంస్కృత భాషను అందరూ నేర్చుకోవాలనే సదుద్దేశ్యంతో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రమాణపత్ర పాఠ్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్కృత అధ్యాపకులు జి.సుబ్రమణ్య, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు కురిడి సురేష్, సంస్కృత భారతి జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం కర్నూలు నగరంలోని కేశవ మెమోరియల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అత్యంత సులభమైన పద్ధతుల్లో సంస్కృతం నేర్చుకోవచ్చని వారు చెప్పారు. సంస్కృతం నేర్చుకోవాలనుకునే ఆసక్తి ఉన్న వారు 1500 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని వారు చెప్పారు. పాఠ్యక్రమానికి అవసరమైన పుస్తకాలు విశ్వవిద్యాలయం ఇస్తుందని వారు తెలిపారు. కళాశాల విద్యార్థులే కాకుండా ఎవరైనా సంస్కృతం నేర్చుకునేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని, వయసు నిబంధనలేమీ లేవని వారు పేర్కొన్నారు. 15 సంవత్సరాల వయసు పైబడిన వారు అర్హులని వారు చెప్పారు. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి రోజూ సాయంకాలం 4 గంటల నుండి 5 గంటల వరకు, బుధవారపేట కేశవమెమోరియల్ హైస్కూల్‌లో ప్రతి శనివారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు, ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తామని వారు చెప్పారు. జాతి, మత భేదాలు లేకుండా అందరూ సంస్కృతం రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని వారు కోరారు. పాఠ్యక్రమంలో చేరడానికి ఈ నెల 25వ తేదీ చివరి రోజని, ఆసక్తి ఉన్న వారు సంస్కృత అధ్యాపకులు సుబ్రమణ్యను సంప్రదించవచ్చని, అలాగే 9019556184 నెంబర్‌కు, లేదా 8762394795 వాట్సాప్‌కు వివరాలు పంపవచ్చని వారు చెప్పారు.



## అక్రమ మద్యం పట్టివేత ... కేసు నమోదు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అక్రమంగా తర లిస్తున్న మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ రాము తెలిపారు. సిఐ వివరాల మేరకు జిల్లా ఎస్పీ, డిఎస్పి ఆదేశాల మేరకు రాబడిన సమాచారాన్ని బట్టి దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆత్మకూరు పట్టణం నుంచి ఆటోలో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు మాచారం రావడంతో సిబ్బందితో కలిసి మండలంలోని బాపునంతాపురం - వెలుగోడు రోడ్డులో దాడి చేయడం జరిగిందన్నారు. రామిరెడ్డి అనే వ్యక్తి తమ బంధువుల పెళ్ళి కోసం పట్టణంలోని వివిధ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి నల్లకాల్వ గ్రామానికి చెందిన మధుకుమార్ ఆటోలో తీసుకెళ్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. 24 బీర్ సీసాలు, 144 క్వాటర్ సీసాలు, 06 ఫుల్ సీసాలు, 9 ఆఫ్ సీసాలతో పాటు ఆటోను సీజ్‌చేయడం జరిగిందన్నారు. మద్యం రావాణ చేస్తున్న ముద్దాయిలపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది వేణుగోపాల్, శివరాం, రంగస్వామి, రవి, లక్ష్మణ్, అమీర్ పాల్గొన్నారు.



ఆటోను, ముద్దాయిలను అదుపులోకి తీసుకున్న సిఐ రాము